Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్ సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 280
పేజీలు : 3
శనివారం 09.05.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ





# తమిళ పీఠంపై.. 'విజయ్' ముద్ర



- మ్యాజిక్ నంబర్ సాధించిన టీవీకే
- తోడైన మిత్రపక్షాల బలం

**టీ మీడియా, మే 8, చెన్నై:**
తమిళనాడు రాజకీయాలు మరింత రసవత్తరంగా మారుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ టీవీకేకు మద్దతు ప్రకటించగా, తాజాగా వీసీకే, సీపీఐ, సీపీఐ(ఎం) పార్టీలు కూడా సపోర్టు చేస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో తమిళనాడులో నెలకొన్న రాజకీయ అనిశ్చితికి తెరపడనుంది.

### మ్యాజిక్ ఫిగర్ సాధించిన విజయ్

గత కొన్ని రోజులుగా తమిళనాడులో రాజకీయ అనిశ్చితి కొనసాగుతోంది. విజయ్ తన తొలి అసెంబ్లీ ఎన్నికల్లోనే (108) సీట్లు సంపాదించుకున్నారు. కానీ ప్రభుత్వ ఏర్పాటుకు 118 సీట్లు అవసరం. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ (5సీట్లు), డీఎంకే నుంచి విడిపోయి విజయ్ పార్టీకి మద్దతు ఇచ్చింది. కానీ మ్యాజిక్? ఫిగర్ సాధించడానికి ఇది సరిపోలేదు. ఈ నేపథ్యంలో గవర్నర్? టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు ససేమిరా అన్నారు. దీనితో రాజకీయ అనిశ్చితి ఏర్పడింది. మరోవైపు డీఎంకే, ఏఐఏడీఎంకే కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తాయనే ఊహాగానాలు వెలువడ్డాయి. దీనితో పరిస్థితి మరింత రసవత్తరంగా మారింది. అయితే తాజాగా సీపీఐ (2 సీట్లు), సీపీఐ(ఎం) (2 సీట్లు) విజయ్?కు మద్దతు ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేశాయి. వీసీకే (2 సీట్లు) కూడా మద్దతు ఇవ్వడానికి ఇష్టపడుతున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే విజయ్?కు మ్యాజిక్ ఫిగర్? (118 సీట్లు) సాధించినట్లు అవుతుంది.

### మద్దతు ఇచ్చినవారికి మంత్రి పదవులు

ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించిన పార్టీలకు మంత్రి పదవులు ఇవ్వాలని టీవీకే అధినేత విజయ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్‌కు 2 మంత్రి పదవులు, సీపీఐ, సీపీఐ(ఎం), వీసీకేకు ఒక్కో మంత్రి పదవి ఇవ్వనున్నట్లు సామాచారం.

### గవర్నర్‌ను మరోసారి కలవనున్న విజయ్

మ్యాజిక్ ఫిగర్? (118) సాధించిన నేపథ్యంలో విజయ్? మరోసారి తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలివనున్నారని తెలుస్తోంది. ఈ రోజు సాయంత్రం 4.30 గంటలకు గవర్నర్?తో భేటీ అయ్యేందుకు విజయ్ సమయం కోరారని, కీలక పార్టీల మద్దతు తనకు ఉన్నందున ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని కోరనున్నారని టీవీకే పార్టీ వర్గాలు తెలిపాయి. మరోవైపు టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు అడ్డంకులు తొలగిపోయిన నేపథ్యంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి.

### రాజకీయ చదరంగం

తమిళనాడు అసెంబ్లీలో 234 సీట్లు ఉన్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కావాల్సిన సంఖ్య 118. అయితే తాజా ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 స్థానాల్లో గెలిచింది. అయితే విజయ్? రెండు స్థానాల్లో పోటీ చేసి గెలవడం వల్ల ఒక దానికి రాజీనామా చేయక తప్పనిపరిస్థితి. అందుకే ప్రస్తుతం ఆ పార్టీ బలం 107 సీట్లుగా ఉంది. ఇక డీఎంకేకు 59 సీట్లు, ఏఐఏడీఎంకేకు 47 సీట్లు వచ్చాయి. కాంగ్రెస్-5. పీఎంకే- 4, సీపీఐ-2, సీపీఐ(ఎం)- 2, వీసీకే- 2, ఐయూఎంఎల్-2, బీజేపీ-1, డీఎండీకే-1, ఏఎంఎంకే-1 స్థానాల్లో గెలిచాయి.



మిగతా 3లో..

# దేశానికి ఆదర్శంగా కొడంగల్

- గ్రూపులు పక్కన పెట్టి కలిసికట్టుగా పని
- ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి





**టీ మీడియా, మే 8,కొడంగల్:** అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా గుంపులు, గ్రూపులు పక్కన పెట్టి అందరం కలిసికట్టుగా పనిచేస్తే కొడంగల్ శాసనసభ నియోజకవర్గాన్ని రాష్ట్రానికే కాకుండా దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుకోగలుగుతామని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకోవాలన్న సంకల్పంతో తలపెట్టిన పనులను 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసుకుందామని పిలుపునిచ్చారు. కొడంగల్ లో శ్రీ మహాలక్ష్మీ వెంకటేశ్వరస్వామి (కొడంగల్ బాలాజీ) ఆలయ పునర్నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి గారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన యాగంలో పాల్గొన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ గారు, వాకిటి శ్రీహరి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా కొడంగల్ బాలాజీ ఆలయ పునర్నిర్మాణంతో పాటు కొడంగల్‌లో 430 పడకల ఆసుపత్రి నిర్మాణం, దౌల్తాబాద్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, కోస్గి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి గారు ఇక్కడి నుంచి శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోక నిర్లక్ష్యానికి గురైన పరిస్థితులను వివరిస్తూ, ప్రస్తుతం చేపట్టిన పనుల గురించి సమగ్రంగా వివరించారు. దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంతంలో మెడికల్, ఇంజనీరింగ్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐలు, సైనిక్ స్కూల్స్.. 225 ఎకరాల్లో ఒక ఎడ్యుకేషనల్ హబ్ తీర్చిదిద్దబోతున్నామని చెప్పారు. అతివేగంగా పనులు జరుగుతున్నాయని చెబుతూ ఏడాది లోపు పనులన్నీ పూర్తి కావాలన్నారు. ఆనాడు చదువుకోవడానికి ఈ ప్రాంత వాసులు రాష్ట్రం నలుమూలల వెళ్లాల్సిన పరిస్థితి నుంచి ఈనాడు రాష్ట్రం నలుమూలల నుండి మంచి చదువుల కోసం కొడంగల్‌కు రావలసిన విధంగా పనులు చేపట్టామని తెలిపారు.ఇప్పుడు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశం వచ్చింది. మక్తల్ -- నారాయణపేట -- కొడంగల్‌కు నీళ్లు, రైల్వే లైన్, సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవకాశం వచ్చింది. దేశంలో ఉండే గొప్ప గొప్ప పరిశ్రమలు రాబోయే రెండేళ్లలో ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మక్తల్ -- నారాయణపేట -- కొడంగల్ ప్రాజెక్టును పూర్తి చేయాలి. కృష్ణా నది జలాలతో ఈ ప్రాంత భూములు తడవాలి. దీనికి జిల్లా ఇంచార్జి మంత్రి రాజనర్సింహ గారు ప్రతి నెల సమీక్ష నిర్వహించాలని కోరుతున్నా. భూ సేకరణ పూర్తి చేసినం. అనుమతులు అన్నీ వచ్చాయి. పనులు ముందుకు సాగాలి" అని అన్నారు.ఇప్పుడు నిధులకు అడ్డంకి లేదు. అన్ని మండలాలకు నీళ్లు తెచ్చుకునే అవకాశం ఉంది. పనులు వేగంగా జరిగే విధంగా సర్పంచులు, స్థానిక ప్రతినిధులు చురుకుగా పనిచేయాలి. కృష్ణా - వికారాబాద్ రైల్వే లైన్‌కు కూడా సూత్రప్రాయంగా అనుమతి తెచ్చుకున్నాం. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపురాయి ఉంది. టేకులగోడు ప్రాంతంలో పెద్ద ఎత్తున సిమెంట్ పరిశ్రమకు అన్ని అనుమతులు ఇచ్చినం. రాబోయే ఆర్నెళ్లలో సిమెంట్ పరిశ్రమ నిర్మాణం జరిగితే స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. పెద్ద ఇండస్ట్రియల్ పార్క్ ను లగచర్ల దగ్గర కట్టుకుంటున్నాం. కోస్గీ నుండి నేరుగా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ వరకు 300 అడుగుల రోడ్డు వేస్తున్నాం" అని ముఖ్యమంత్రి గారు చెప్పారు.ప్రతి ఊర్లో చిన్న సమస్యలు, బేదాభిప్రాయాలు ఉంటాయి. అవన్నీ పక్కన పెట్టి మీరంతా కలిసి కట్టుగా ఉండాలి. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలి అని పిలుపునిచ్చారు.కొడంగల్ నియోజకవర్గ పరిధిలో 55 ఏళ్ల కిందట కీ.శే. నందారం నర్సింహులు గారు ప్రారంభించిన ఈ పేదల తిరుపతిని, తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో పునర్నిర్మించే ఒక బృహత్తరమైన స్వామి కార్యాన్ని చేపట్టాం. ఇది జీవితంలో మళ్లీ రాని గొప్ప అవకాశంఅనివ్యాఖ్యానించారు.తెలంగాణ పేదల తిరుపతిగా దీన్ని అభివృద్ధి చేయాలని చాలా మంది నాయకులు కలలు కన్నారు. వివిధ కారణాల చేత ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వచ్చింది. దేశం గర్వించదగిన ఆగమశాస్త్ర సలహాదారులు సుందర వరదాచార్యులు గారు ఇక్కడ వీధుల్లో రథాన్ని తిప్పడానికి మీరు బాధ్యత తీసుకోవాలని నన్ను కోరడంతో ఆ కార్యక్రమాన్ని చేపట్టాం" అని వివరించారు.ఇప్పుడాయన మన మధ్యలో లేకపోవడం తీరని లోటు. సుందర వరదాచార్యులు గారి చివరి కోరికను తీర్చడంతో పాటు, వారిని ఈ ప్రాంతం, ఈ సమాజం గుర్తు పెట్టుకునే విధంగా మందిరాన్ని తీర్చిదిద్దుతాం. అలాగే, సుందర వరదాచార్యులు గారి పేరు ఈ ప్రాంగణంలో ఏదో ఒక విడిదికి పెట్టాలని" ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి, దేవాదాయ శాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్ గారికి సూచించారు.ఈ కార్యక్రమం రాజకీయాలకు అతీతమైనది. జెండా, అజెండాలకు సంబంధించినది కాదు. ఇది మన ప్రాంతం, రాష్ట్రం గర్వించదగ్గ ఒక గొప్ప అభివృద్ధి కార్యక్రమం. ఇక్కడి వారినే కాదు. కర్ణాటక, మహారాష్ట్ర నుండి వచ్చే ప్రజలను కూడా ఆశీర్వదించడానికి ఒక గొప్ప దైవ కార్యం. కొడంగల్ శాసనసభ నియోజకవర్గ ప్రతిష్టను దేశ స్థాయిలో విస్తరించడానికి ఇది దోహదపడుతుందని భావిస్తున్నా. ఈనాడు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయి కొడంగల్ బిడ్డ మీ ముందు నిలబడ్డా.." అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# ప్రమాణస్వీకారం చేయనున్న టీవీకే చీఫ్ విజయ్

### 11 గం.కు ప్రమాణం చేయనున్న విజయ్



**టీ మీడియా, మే 8, చెన్నై :**
తమిళనాడు రాజకీయ అనిశ్చితి తెరపడింది. గవర్నర్? రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్? స్వయంగా టీవీకే పార్టీని ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, వీసీకే పార్టీల మద్దతులో విజయ్ మ్యాజిక్ ఫిగర్ సాధించారు. ఆయా పార్టీల మద్దతు లేఖలను గవర్నర్?కు అందించారు. దీనితో గవర్నర్ విజయ్?ను ప్రభుత్వ ఏర్పాటు చేయాలని విజయ్?ను ఆహ్వానించారు. దీనితో ఏమాత్రం ఆలస్యం చేయకుండా శనివారం ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయడానికి సిద్ధమవుతున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.తమిళనాడు అసెంబ్లీలో 234 సీట్లున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి మేజిక్ ఫిగర్? 118 సాధించాల్సి ఉంటుంది. అయితే ఈ 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో 108 సీట్లు గెలిచి అతిపెద్ద పార్టీగా టీవీకే అవతరించింది. కాగా విజయ్ రెండు స్థానాల్లో గెలవడం వల్ల, ఒక స్థానానికి కచ్చితంగా రాజీనామా చేయాల్సి ఉంటుంది. దీనితో దాని బలం 107కు మాత్రమే పరిమితం అయ్యింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్? ఫిగర్? 118కు 10 సీట్ల దూరంలో ఆగిపోయింది. దీనితో గవర్నర్? ఆర్లేకర్?కు మెజారిటీ లేదనే నెపంతో ప్రభుత్వ ఏర్పాటుకు నిరాకరించారు. ఈ నేపథ్యంలో తమిళనాడులో రాజకీయ రగడ చెలరేగింది. ఈ నేపథ్యంలో మొదట కాంగ్రెస్ (5 సీట్లు)?, డీఎంకేను వదిలిపెట్టి టీవీకేకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. తరువాత సీపీఐ-(2 సీట్లు), సీపీఐ(ఎం)-(2 సీట్లు), వీసీకే-(2 సీట్లు) పార్టీలు విజయ్ పార్టీకి మద్దతు ప్రకటించాయి. దీనితో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్? 118ను విజయ్ సాధించగలిగారు.కాగా, రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి టీవీకేకు మద్దతు ఇస్తున్నట్లు సీపీఐ(ఎం) అధికారిక లేఖ విడుదల చేసింది. కాగా, తమిళ ప్రజల కోసం స్థిరమైన, లౌకిక, ప్రజాస్వామ్య పాలన కోసం విజయ్? నేతృత్వంలోని పార్టీకి షరతులతో కూడిన మద్దతు ఇస్తున్నట్లు సీపీఐ ప్రకటించింది.

మిగతా 3లో..

# బంగాల్ సీఎంగా సువేందు అధికారి

- కొలువుదీరనున్న బీజేపీ తొలి సర్కార్.

**టీ మీడియా, ఏప్రిల్ 8, ఢిల్లీ బ్యూరో :**
తృణమూల్ కాంగ్రెస్ కోటను బద్దలు కొట్టి బెంగాల్‌లో తొలి భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధమైంది. తన రాజకీయ గురువు మమతా బెనర్జీపైనే ఘనవిజయం సాధించిన సువేందు అధికారిని బీజేపీ అధిష్ఠానం ఖారారు చేసింది. ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు సువేందును శాసన సభాపక్షనేతగా ఎన్నుకున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యేలతో భేటీ అయి సువేందు అధికారిని పేరు ఫైనల్ చేశారు.బీజేపీ కొత్త ప్రభుత్వంలో ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు ఉండబోతున్నట్లు తెలుస్తోంది. మహిళా నేత అగ్నిమిత్ర పాల్‌కు ఒక ఉప ముఖ్యమంత్రి పదవి దక్కనున్నట్లు సమాచారం. డిప్యూటీ సీఎంగా ఆమె ఎంపికైతే బంగాల్ తొలి మహిళా ఉప ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టిస్తారు. రెండో ఉప ముఖ్యమంత్రి పదవిని ఉత్తర బంగాల్‌కు కేటాయించే అవకాశం ఉంది. సిలిగురి ఎమ్మెల్యే శంకర్ ఘోష్ పేరును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. అమిత్ షా ఇప్పటికే అగ్నిమిత్ర పాల్, శంకర్ ఘోష్‌లతో విడివిడిగా సమావేశమై చర్చలు జరిపారు. జ్యోతిబసు ప్రభుత్వంలో బుద్ధదేవ్ భట్టాచార్య తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు బెంగాల్‌లో ఉప ముఖ్యమంత్రుల వ్యవస్థ రాబోతోంది.

### బ్రిగేడ్ పరేడ్ మైదానంలో ప్రమాణ స్వీకారం

శనివారం కోల్‌కతాలోని చారిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ మైదానంలో సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు హాజరుకానున్నారు. ఈ మేరకు ప్రమాణస్వీకారానికి యంత్రాంగం అంతా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.



### అప్పుడు టీఎంసీ వీడి- ఇప్పుడు అదే పార్టీని ఓడించి

పశ్చిమ బంగాల్‌లో 15 ఏళ్ల మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని కూల్చడంలో సువేందు అధికారి కీలక పాత్ర పోషించారు. మమతా బెనర్జీకి అత్యంత సన్నిహితుల్లో ఒకరిగా ఎదిగిన సువేందు ఆరేళ్ల కిందట అనూహ్యంగా తృణమూల్‌ను వీడారు. ఇప్పుడు తన మాజీ గురువు మమతా బెనర్జీ స్థానంలో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించనున్నారు. బెంగాల్‌లో గత అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో మమతా బెనర్జీని ఓడించిన సువేందు అధికారి ఈ సారి అంతకంటే ఎక్కువ మెజార్టీతో భవానీపూర్‌లోనూ ఓడించారు. బెంగాల్‌లో బీజేపీకి 207 సీట్లు రావడంలోకీలక పాత్ర పోషించారు.

### రాజకీయం వెన్నెతో పెట్టిన విద్య

సువేందు అధికారి 1970 డిసెంబర్ 15న బెంగాల్‌లోని తూర్పు మేదినీపూర్ జిల్లా కాంతిలో జన్మించారు. రాజకీయాలు సువేందుకు వెన్నతో పెట్టిన విద్య. ఆయన కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉండడంతో చిన్నప్పటి నుంచీ వాటిని బాగా వంటబట్టించుకున్నారు. సువేందు అధికారి తండ్రి శిశిర్ అధికారి మన్మోహన్‌సింగ్ హయాంలో కేంద్ర మంత్రిగా పనిచేశారు. సువేందు సోదరులు కూడా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు.

### కాంగ్రెస్ నుంచి ప్రస్థానం

సువేందు అధికారి తన రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ద్వారా ప్రారంభించారు. 1995లో కాంగ్రెస్ తరఫున కాంథీ మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1998లో మమతా బెనర్జీ స్థాపించిన టీఎంసీలో చేరారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అంతకుముందు 2004లో తమలుక్ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. అయితే 2009, 2014 లోక్‌సభ ఎన్నికల్లో అదే తమలుక్ స్థానం నుంచే ఎంపీగా గెలుపొందారు.

### మలుపుతిప్పిన నందిగ్రామ్ ఉద్యమం

సువేందు అధికారి రాజకీయ జీవితంలో నందిగ్రామ్ ఉద్యమం కీలక పాత్ర

మిగతా 3లో..

# నన్ను నమ్మండి-రెట్టింపు లాభాలు ఖాయం

## పెట్టుబడుల పేరుతో రూ.1.20 కోట్ల దోపిడీ



**టీ మీడియా, మే 8, ఆదిలాబాద్ :**
రూపాయికి రెండు రూపాయలు వస్తాయంటే ఆశ పుట్టదా? కష్టపడకుండా రూ.లక్షలు సంపాదించవచ్చంటే ఎవరైనా టెంప్ట్ అవ్వకుండా ఉంటారా? సరిగ్గా ఇదే వీక్‌నెస్‌ను క్యాష్ చేసుకున్నారో ఇద్దరు కిలాడీలు. రాత్రికి రాత్రే కోటీశ్వరులను చేస్తామంటూ అమాయకులకు వల విసిరారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడితే, రెట్టింపు లాభాలు గ్యారెంటీ అంటూ నమ్మించారు. ఆ మాయగాళ్ల తియ్యని మాటలు నమ్మిన ప్రజలు తమ కష్టార్జితమంతా గుడ్డిగా వాళ్ల చేతుల్లో పెట్టారు. తీరా మోసపోయామని తెలుసుకున్నాక పోలీసులను సంప్రదించారు. ఇంతకీ ఏం జరిగింది? అమాయకులను బురిడీ కొట్టించిన ఆ కేటుగాళ్లు ఎవరో తెలుసుకుందాం.

**నకిలీ లెక్కలతో ఘరానా మోసం**

ఆదిలాబాద్?లోని ఉట్నూర్ నవోదయనగర్, లక్కారం గ్రామానికి చెందిన సయ్యద్ జావీద్, ఘన్‌పూర్ గ్రామానికి చెందిన గంగాధర్ ఈజీ మనీకి అలవాటుపడ్డారు. కష్టపడకుండా సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. అందుకోసం స్టాక్ మార్కెట్?లో డబ్బులు పెడితే రెండింతలు లాభాలు వస్తాయని పలువురిని నమ్మబలికారు. యాప్ ద్వారా లాభాలు వస్తున్నాయని నకిలీ లెక్కలు చూపించి 25 మంది నుంచి ఏకంగా రూ.1 కోటీ 20 లక్షలు కాజేశారు.

**కొల్లగొట్టిన సొమ్ముతో ఆస్తులు**

బాధితుల నుంచి సేకరించిన డబ్బుతో నిందితులు ఇళ్లు, ప్లాట్లు కొనుగోలు చేశారు. మాయగాళ్ల మోసాన్ని గ్రహించిన మనోజ్ కుమార్? అనే ఉట్నూర్‌కు చెందిన ఓ స్థానికుడు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేశారు. కేటుగాళ్ల దగ్గర్నుంచి మూడు మొబైల్ ఫోన్లు, బ్యాంక్ పాస్‌బుక్‌లు, అలాగే ఖాళీ స్థలాలు, ఇళ్లకు సంబంధించిన పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి పేరు షేక్? జావీద్?. అతణ్ని పట్టుకున్నాం. ఇప్పటి వరకు జిల్లావ్యాప్తంగా 25 మందితో స్టాక్? మార్కెట్? పేరుతో ఫ్రాడ్? చేశాడు. ఒక యాప్ చూపించి, నకిలీ లావాదేవీలు చూపించి, ప్రజల నుంచి దాదాపు రూ.1 కోటి 20 లక్షలు సేకరించాడు. ఈ డబ్బుతో ఆదిలాబాద్?లో రెండు ప్లాట్లు, ఉట్నూర్?లో రెండు ఇళ్లు కొన్నాడు. ఇతనికి కొత్తపల్లికి చెందిన గంగాధర్ అనే వ్యక్తి సహాయం చేశాడు. ఇతను కూడా ఉట్నూర్?, జన్నారంలో రెండు ప్లాట్లు కొన్నాడు. వీటికి సంబంధించిన పత్రాలను మేము సేకరించాం. వీటిని కోర్టులో సమర్పిస్తాం. కోర్టు ద్వారా వాటిని సీజ్? చేసి, వేలం వేసి వచ్చిన డబ్బుతో బాధితులకు అందేలా చూస్తాం. దయచేసి ప్రజలు ఇటువంటి వాటిని విశ్వసించవద్దు. ఒకవేళ పెట్టుబడి పెట్టాలని భావిస్తే బ్యాంకులను సంప్రదించాలి" – అఖిల్ మహాజన్, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ

**అధిక లాభాలు మోసాలకు ఎర**

తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించాలనే అత్యాశకు పోతే అసలుకే ఎసరు వస్తుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. సులభంగా డబ్బు వస్తుందంటే నమ్మి మోసపోవద్దని సూచిస్తున్నారు. స్టాక్ మార్కెట్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. అధిక లాభాల పేరుతో ఆశ చూపే మోసాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని

# ఏసీబీకి చిక్కిన పోస్టల్ ఇన్ స్పెక్టర్




**టీ మీడియా, మే 8, వనపర్తి బ్యూరో :**
ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వం పెద్ద మొత్తంలో జీతాలు ఇస్తున్నా అంతటితో సంతృప్తి చెందకుండా చేతివాటం ప్రదర్శించిన వనపర్తి పోస్టల్ సబ్ ఇన్స్పెక్టర్ గోపీనాథ్ ను సీబీఐ అధికారులు పట్టుకున్న ఘటన వనపర్తి జిల్లాలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం క్రింది స్థాయి ఉద్యోగులు అదనంగా చేసే విధులకు రావాల్సిన అదనపు డబ్బులు గత మూడు సంవత్సరాలుగా నిలిచిపోయాయి. ఇటీవల ఉన్నతాధికారులు అదనంగా విధులు నిర్వహించిన ఉద్యోగులకు చెల్లించేందుకు వీలుగా నిధులు మంజూరు చేశారు. ఆ డబ్బులను ఎటువంటి ఆక్షేపణలు లేకుండా చిరు ఉద్యోగులకు చెల్లించవలసిన పోస్టల్ సబ్ ఇన్స్పెక్టర్,సూపరింటెండెంట్ డబ్బులు మంజూరు చేయాలి.అంటే తమకు 30 శాతం డబ్బులు ఇవ్వాలి అనిఅలా అయితేనే డబ్బులు మీ ఖాతాలలో అవుతాయని తేల్చి చెప్పారు.దాదాపుగా 40 మంది ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తూ వచ్చారు. తప్పని పరిస్థితిలో చిరు ఉద్యోగులు సంబంధిత సీబీఐ, పోస్టల్ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వనపర్తి పోస్టల్ ఇన్ స్పెక్టర్ గోపీనాథ్ ఒక ఉద్యోగి నుంచి రూ.30వేలు లంచం తీసుకుంటుండగా గురువారం సాయంత్రం దాదాపుగా 12 మంది సీబీఐ అధికారులు పట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ పరిణామాలను పసి గట్టిన పోస్టల్ ఇన్ స్పెక్టర్ గోపినాథ్ తాను తీసుకున్న డబ్బులను ట్రెజరర్ కు ఇచ్చి ఇవి లెక్కపెట్టమని చెప్పి కార్యాలయం గోడ దూకి ఆటోలో పరారయ్యాడు. ఫోన్ సిగ్నల్స్ ద్వారా గోపీనాథ్ కొత్తకోట మదనాపూర్ రోడ్డు వద్ద దూర ప్రాంతాలకు వెళ్లడానికి నిలిచి ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. తిరిగి వనపర్తి పోస్టల్ కార్యాలయానికి తీసుకువచ్చారు. రాత్రి మొత్తం విచారణ జరిపి శుక్రవారం ఉదయం రిమాండ్ కు తరలించారు. పోస్టల్ సూపరింటెండెంట్ పరారీలో ఉన్నట్లు గుర్తించారు. పట్టుబడిన పోస్టల్ ఇన్ స్పెక్టర్ గోపీనాథ్ కు బినామీ పేర్ల మీద పెద్ద ఎత్తున ఆస్తులు ఉన్నట్లు గుర్తించినట్టు తెలుస్తోంది. మొత్తం పై పోస్టల్ డిపార్ట్ మెంట్ లో జరిగిన వ్యవహారం వనపర్తి జిల్లాలో చర్చనీయమైంది.

# విపత్తుల సమయంలో స్పందన

- 18న రాష్ట్రవ్యాప్తంగా మాక్ డ్రిల్స్




**టి-మీడియా, మే 8, హైదరాబాద్ :**
రాష్ట్రంలో విపత్తుల సమయంలో అధికారులు, సిబ్బంది ఎలా స్పందించాలి.. ప్రజలను ఎలా సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.. అత్యవసర సేవలను ఎంత వేగంగా అందించాలి అనే అంశాలపై అవగాహన పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం మే 18న రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో మాక్ డ్రిల్స్ నిర్వహించనుంది.ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నారు. జిల్లాల వారీగా పోలీస్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, రెవెన్యూ, విద్యుత్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పాల్గొననున్నాయి.ముఖ్యంగా వరదలు, అగ్నిప్రమాదాలు, భూకంపాలు, రోడ్డు ప్రమాదాలు, రసాయన లీకేజీలు వంటి అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.డ్రిల్ సందర్భంగా ప్రజలకు అలర్ట్ సైరన్లు, అత్యవసర కాల్స్, రక్షణ చర్యలు, ప్రథమ చికిత్స విధానాలపై ప్రదర్శనలు ఇవ్వనున్నారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక విన్యాసాలు నిర్వహించబడతాయి.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు భయపడకుండా అధికారులకు సహకరించాలని, మాక్ డ్రిల్స్ సమయంలో సూచనలు పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# విశ్రాంత ఐపీఎస్ భార్య దారుణ హత్య

- డబ్బు కోసం పని మనిషి ఘాతుకం!



**టి మీడియా, మే 8, హైదరాబాద్ :**
హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ప్రశాసన్‌నగర్‌లో మహిళ దారుణ హత్య గురయ్యారు. హత్యకు గురైన మహిళ విశ్రాంత ఐపీఎస్ వినయ్ రంజన్‌రే భార్యగా అధికారులు వెల్లడించారు. వినయ్ రంజన్‌రే భార్య తనూజాను గొంతు నులిమి హత్య చేసినట్లు గుర్తించిన పోలీసులు, నేపాల్?కు చెందిన కల్పన అనే పని మనిషి డబ్బు కోసం ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు.

**పోలీసులు వివరాల ప్రకారం**

వినయ్? రంజన్?రే నివాసంలో పనిచేస్తున్న నేపాల్?కి చెందిన పనిమనిషి కల్పన ఈ హత్యలో కీలక పాత్ర పోషించినట్లు ప్రాథమికంగా గుర్తించారు. హత్యకు ముందు ఇద్దరు వ్యక్తులు ఇంటికి వచ్చినట్లు కల్పన పోలీసులకు చెప్పినట్లు సమాచారం. తనూజాను హత్య చేసేందుకు కల్పన మరో ఇద్దరితో కలిసి ముందస్తు ప్రణాళికలు వేసి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలుస్తోంది. వినయ్ రంజన్‌రే భార్యను హత్య చేసిన అనంతరం ఇంట్లోని బంగారం, నగదును బ్యాగుల్లో తీసుకుని ముగ్గురు పరారైనట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు ఘటనా స్థలానికి డీజీపీ సీవీ ఆనంద్, కమిషనర్ సజ్జనార్ సహా ఇతర ఉన్నతాధికారులు చేరుకుని పరిశీలించారు. కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పోలీసులు నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

# ప్రేమించడమే పాపమైంది

- ప్రేమికుడి దారుణ హత్య




**టి మీడియా, మే 8, సికింద్రాబాద్ :**
సీతాఫల్?మండిలో ప్రేమ వ్యవహారం ఓ యువకుడి ప్రాణాలు బలితీసుకుంది. ఈ ఘటన సికింద్రాబాద్? చిలకలగూడ పోలీస్? స్టేషన్? పరిధి ఇందిరానగర్?లో చోటుచేసుకుంది. యావన్? అనే యువకుడిని గురువారం రాత్రి యువతి బంధువులు కత్తులతో పొడిచి హతమార్చిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఘటనలో తీవ్ర గాయాల పాలైన యావన్? అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు.

**పోలీసుల వివరాల ప్రకారం**

సీతాఫల్‌మండిలో ఇందిరానగర్? ప్రాంతానికి చెందిన యావన్? మల్లారెడ్డి కళాశాలలో ఇంజినీరింగ్? మూడో సంవత్సరం చదువుతున్నాడు. చిలకలగూడలోని అమరావతి పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నప్పటి నుంచి అల్వాల్?కు చెందిన ఓ యువతిని నాలుగేళ్లుగా ప్రేమిస్తున్నాడు. ఈ విషయం అమ్మాయి ఇంట్లో తెలియడంతో కుటుంబ సభ్యులు పలుమార్లు యువకుడిని హెచ్చరించారు. అయినప్పటికీ అతను సీతాఫల్?మండి ఇందిరానగర్?లో స్నేహితుల వద్ద ఉంటూ ఆమెను తరచూ కలుస్తున్నాడు. గురువారం రాత్రి 10 గంటలకు ఇంట్లో క్రికెట్? మ్యాచ్? చూస్తున్న తరుణంలో యువకుడితో వాగ్వాదానికి దిగారు.

**ఎలా జరిగిందంటే?**

మొదట్లో యువకుడిపై గుర్తు తెలియని ఆరుగురు వ్యక్తులు మూడు ద్విచక్ర వాహనాలపై వచ్చి దాడి చేయగా తప్పించుకుని బయటకు పరుగెత్తినా వదలకుండా విచక్షణారహితంగా యావన్?ను కత్తులతో దాడి చేసి పరారయ్యారు. ఈ ఘటనలో తీవ్ర గాయాల పాలైన యువకుడి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు సమాచారం మేరకు పోలీసులు ఘటనస్థలికి చేరుకొని మృతుదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ దాడిలో యావన్?ను యువతి సోదరుడు పరమేశ్?, ఆమె బావ సాయిలు హతమార్చారని ప్రత్యక్ష సాక్షులు చెప్పినట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించి పరారిలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు పలు బృందాలు ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు.యావన్? కుటుంబసభ్యుల ఆందోళన : సికింద్రాబాద్?లో గురువారం చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ హత్యకు గురైన యావన్ కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. అమ్మాయి తరపు బంధువులు కుటుంబ సభ్యులే తన కుమారుడిని కత్తులతో పొడిచి హతమార్చాలని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. తన కుమారుడిని కిరాతకంగా హత్య చేసిన వారికి కఠిన శిక్ష వేయాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు.ఒక్కసారిగా వాతావరణం ఉద్రిక్తంగా మారడంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు వారిని నిలువరించే ప్రయత్నం చేస్తున్నారు. మృతదేహంతో రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తు, ఒక్కసారిగా దూసుకెళ్లి వారి ఇంటి పై దాడి చేసేందుకు ప్రయత్నించారు. ఆందోళన చేస్తున్న వారిని పోలీసులు ఆపే ప్రయత్నం చేస్తున్నప్పటికీ కుటుంబ సభ్యులు ఆగ్రహంతో వారి ఇంటిపై దాడికి యత్నిస్తున్నారు.

# గిరిపుత్రుల 'జల'యాతన

- అలంకారప్రాయంగా ఇంటింటికీ కుళాయిలు



**టి మీడియా, మే 8, పాడేరు :**
వారి చెంతనే ఉన్న పచ్చని అడవుల గుండా సెలయేళ్లు ప్రవహిస్తున్నప్పటికీ, వర్షాకాలంలో కొండ ప్రాంతపు వాగులు ఉప్పొంగుతున్నప్పటికీ దాహం మాత్రం తీరడం లేదు. వేసవి రాకతో తాగునీటి కోసం తీవ్రమైన పోరాటం మొదలవుతుంది. ఒక్క బిందె నీటిని తెచ్చుకోవడానికి కూడా వారు కొండలు రాళ్లతో కూడిన కఠినమైన భూభాగాలను దాటుతూ కిలోమీటర్ల కొద్దీ నడవాల్సి వస్తోంది. అల్లూరి జిల్లా కేంద్రమైన పాడేరు చుట్టుపక్కల గ్రామాల్లో తీవ్రమైన నీటి సంక్షోభంతో సతమతమవుతున్న గిరిజనులపై ప్రత్యేక కథనం.కుళాయి కనెక్షన్లు ఉన్నా నీళు రావు : అల్లూరి జిల్లా పరిపాలనా కేంద్రమైన పాడేరుకు కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న వాస్తవ పరిస్థితి ఇది! అది రైగడ్డ అయినా సంతగండు అయినా జు. కొత్తూరు అయినా లేదా కొలంబో అయినా గ్రామం ఏదైనప్పటికీ ఇక్కడ నీటి కోసం సాగే పోరాటం మాత్రం అన్ని చోట్లా ఒకేలా ఉంది. గ్రామాల్లోని బోరుబావులు పనిచేయడం లేదు. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేసినప్పటికీ అవి కేవలం అలంకార వస్తువులుగానే మిగిలిపోయాయి.

**నీటి కోసం గంటలు తరబడి ప్రయాణం**

నీటి కోసం వారి దైనందిన పోరాటం సూర్యోదయానికి ముందే ప్రారంభమవుతుంది. కొండలు రాళ్లతో కూడిన వాలు ప్రాంతాల గుండా మూడు నుంచి నాలుగు కిలోమీటర్లు నడిచిన తర్వాతే వారికి నీరు లభిస్తుంది. అంతేకాదు వారికి లభించేది స్వచ్ఛమైన శుభ్రమైన నీరు కాదు. అది కేవలం కొండల సందుల నుంచి కారుతున్న ఊట నీరు మాత్రమే. ఒక్క బిందె నింపుకోవడానికి కూడా వారు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది. ఒక్కో వ్యక్తికి కేవలం రెండు బిందెల నీరు మాత్రమే లభిస్తుంది అది కూడా కేవలం తాగడానికి మాత్రమే సరిపోతుంది! ఒక కుటుంబంలో ఐదు లేదా ఆరుగురు సభ్యులు ఉంటే స్నానం చేయడం వంటి కనీస అవసరం కూడా వారికి ఒక అసాధ్యమైన విలాసంగా మారిపోతుంది.

**సమస్యకి శాశ్వత పరిష్కారం**

ఇంటి కుళాయిల నుంచి నీరు రాకపోవడంతో మహిళలు తమ బట్టలు ఉతుక్కోవడానికి దగ్గరలో ఉన్న వాగుల వద్దకు నడుచుకుంటూ వెళ్లక తప్పడం లేదు. వాగులు దగ్గర్లోనే ఉన్నప్పటికీ ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ అధికారులు మోటారు పంపుల ద్వారా ఈ గ్రామాలకు నీటిని సరఫరా చేయడానికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ తీవ్రమైన సంక్షోభాన్ని పరిష్కరించడానికి పైప్‌లైన్లను వేయాలని పాడైపోయిన బోరుబావులను యుద్ధ ప్రాతిపదికన బాగుచేయాలని గిరిజన నివాసులు డిమాండ్ చేస్తున్నారు.

# నకిలీ పత్రాలతో మోసం...

- పాత్రధారులుగా అధికార పార్టీ నాయకులు



**టీ మీడియా, ఏప్రిల్ 8, ఆత్మకూర్ :**
ఆత్మకూరు మున్సిపాలిటీలో ముదురుతున్న గ్రామకంఠం భూమి వివాదం, కాంగ్రెస్ నేత మార్కెట్ యార్డ్ చైర్మన్ రహమతుల్లా, తమ్ముడు వాహిద్ , గంగాధర్ రెడ్డి,నకిలీ కాగితాలు సృష్టించి గ్రామకంఠం భూమిని విక్రయించారనే స్థానికంగా గుసగుసలు. రహమతుల్లా వచ్చి మాకు న్యాయం చేయకపోతే నేను, నా భర్త, నా పిల్లలతో కలిసి గాంధీ చౌరస్తాలో ఆత్మహత్య చేసుకుంటాం అంటూ హెచ్చరిక, ప్రభుత్వ భూమిని ప్రైవేట్ ప్లాట్లుగా మార్చి అమ్మకాలు జరిపారంటూ తీవ్ర ఆరోపణలు. 400 గజాల ప్లాట్‌ను రూ.55 లక్షలకు కొనుగోలు చేశామని బాధితుడు రామాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశాడు.మాకు ఈ ప్లాట్ అమ్మింది రహమతుల్లానే అంటూ బాధిత కుటుంబం సంచలన ఆరోపణ చేశారు. ప్లాట్ కోసం ఇప్పటికే రూ.65 లక్షల వరకు ఖర్చు చేశామని రామాంజనేయులు భార్య కన్నీటి పర్యంతం. ఇల్లు కట్టుకోవడానికి వెళ్తే వివిధ కుల సంఘాల పెద్దలు అడ్డుకున్నారు.మా గ్రామకంఠం భూమిని ప్రైవేట్ వ్యక్తులకు అమ్మేశారు అంటూ ఎలమ్మ బండారు సంఘం మండిపాటు నకిలీ పత్రాలతో భూముల రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయన్న దానిపై రెవెన్యూ అధికారుల పాత్రపైనా అనుమానాలు వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు, ప్రజా సంఘాల ఆగ్రహం.ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించాలని బాధిత కుటుంబం విజ్ఞప్తి.

## టేక్మాల్‌లో ఘనంగా పశువైద్య అవగాహన శిబిరం



**టీ మీడియా, మే 8, టేక్మాల్:**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన టేక్మాల్ మండల కేంద్రంలోని ప్రాథమిక పశువైద్యశాలలో పశువైద్య మరియు అవగాహన శిబిరాన్ని వైభవంగా నిర్వహించారు. పశువుల ఆరోగ్యంపై రైతులకు అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమం సాగింది.ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ సుధాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పశువుల పోషణలో శాస్త్రీయ పద్ధతులు పాటించాలని కోరారు. అనంతరం దూడలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేయడంతో పాటు, రైతులకు రాయితీ సబ్సిడీ ధరపై పశుగ్రాస విత్తనాలను అందజేశారు.పశువైద్యులు డా. నాగరాజు మాట్లాడుతూ, పెరుగుతున్న ఎండల దృష్ట్యా రైతులు పశుసంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పశువులకు ఎల్లప్పుడూ చల్లటి తాగునీరు అందుబాటులో ఉంచాలి. మధ్యాహ్నం తీవ్రమైన ఎండలో పశువులను మేతకు తీసుకెళ్లకూడదు.వడదెబ్బ తగలకుండా పాకల వద్ద తగిన నీడ సౌకర్యం కల్పించాలి.ఎల్పుగొండ పీవీసీ డా. సౌమ్య మాట్లాడుతూ.. దూడల ఆరోగ్యమే భవిష్యత్తులో పాడి పరిశ్రమకు పునాది అని పేర్కొన్నారు. పుట్టిన వెంటనే దూడలకు ముర్రు పాలు తాగించాలని, క్రమం తప్పకుండా డివార్మింగ్ నట్టల నివారణ చేయించాలని పాకల వద్ద పరిశుభ్రత పాటించాలని ఆమె రైతులకు వివరించారు.ఈ శిబిరంలో ఉపసర్పంచ్, జె.వి.ఓ హనుమంతు, అమరావతి, గోపాల మిత్రలు దీపక్, రవి, దేవరాజ్, మరియు పశువైద్యశాల సిబ్బంది ఆనంద్, కృష్ణ, శామల తో పాటు గ్రామంలోని అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఈ నెల 11 నుంచి దరఖాస్తుల ప్రక్రియ షురూ



**టీ మీడియా, మే 8, వనపర్తి బ్యూరో :**
కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న మైనార్టీ సమాజమంతా కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సుకోసం, పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఏఐసీసీ మైనార్టీ మొహమ్మద్ అబ్జర్వర్ మోయిజ్ అన్నారు.శుక్రవారం ఏఐసీసీ మైనార్టీ మొహమ్మద్ అబ్జర్వర్ మోయిజ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయానికి మొట్టమొదటి సారి రావడంతో మైనార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి, శాల్వా పూల బొకేతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏఐసీసీ మైనార్టీ మహమ్మద్ , వనపర్తి జిల్లా మైనార్టీ సెల్ అబ్జర్వర్ గా మోయిజ్ రావడం తో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి శాలువాతో సన్మానించారు. వనపర్తి జిల్లాకు సంబంధించిన అన్ని మండలాల, ఆయా మున్సిపాలిటీ మైనార్టీ సెల్ నాయకులు పనిచేస్తున్న తీరు, పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ మైనార్టీ మహమ్మద్, వనపర్తి జిల్లా మైనార్టీ విభాగ అబ్జర్వర్ మోయిజ్ మాట్లాడుతూ జిల్లా, పట్టణ, మండలాల మైనార్టీ సెల్ విభాగంలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న ఆశావాహు లందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరమైందన్నారు. నూతన కార్యవర్గం ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈనెల 11 నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమై 20వ తేదీ వరకు ముగుస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ రియాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు శంకర్ ప్రసాద్ ,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి బాబా, కమ్మర్ రెహమాన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, పలువురు ఉన్నారు.

## జన్మదినం సందర్భంగా అన్న ప్రసాద వితరణ



**టీ మీడియా , మే 8, వనపర్తి బ్యూరో :**
మాజీ కౌన్సిలర్.నందిమల్ల.శారద అశోక్ తన కూతురు నందిమల్ల.హారిక పుట్టిన రోజు సందర్భంగా చేయూత అనాధ ఆశ్రమములో విద్యార్థులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ గతములో మా ఇంట్లో వేడుకలను వృద్ధాశ్రమంలో చేయూత ఆశ్రమములో సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు.శుభ కార్యాలు, వేడుకలు వృద్ధాశ్రమం, అనాధ పిల్లల సమక్షంలో జరుపుకోవడం ఆత్మసంతృప్తి కలుగుతుంది అని ఇతరులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమములో నందిమల్ల.అశోక్,ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

## సేవా నిరతి గల్ల స్వచ్ఛంద సంస్థ రెడ్‌క్రాస్

- పలుస శంకర్ గౌడ్




**టీ మీడియా , మే 8, వనపర్తి బ్యూరో :**
ప్రపంచం రెడ్‌క్రాస్ దినోత్సవం సందర్భంగా వనపర్తి రెడ్‌క్రాస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ప్రపంచ వ్యాప్తంగా అత్యంత గుర్తింపు పొందిన, స్వచ్ఛంద మానవతావాద సంస్థ అన్నారు. యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు, అంటు వ్యాధులు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయంలో ఉన్నవారిని రక్షించడం, వారికి సహాయం చేయడం ఈ సంస్థ ప్రధాన ఉద్దేశం ఈ సంస్థను 1863లో హెన్రీ డునాంట్ స్థాపించారు. 1901లో హెన్రీ డునాంట్ నోబెల్ శాంతి బహుమతిని అందుకున్నారు. . కుల, మత, వర్ణ, వర్గ భేదాలు లేకుండా సేవలు అందించే ఈ సంస్థ, సమాజంలో శాంతి సోదరభావాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తోంది. రెడ్‌క్రాస్ అన్నారు.ఈ ప్రోగ్రామ్ లో గంధం నాగరాజు, డా. బండారు శ్రీనివాస్ ,శ్రీ మురళి,వసీం అక్రమ్,గోవిందు, లక్ష్మి స్టాఫ్ నర్స్, సంతోష్ కుమార్, తిరుపతయ్య పాల్గొన్నారు.

## అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో సన్మానం




**టీ మీడియా, మే 8, వనపర్తి బ్యూరో :**
నిత్యం ప్రజల్లో ఉండి పోరాటాలు చేస్తున్న ప్రజా నాయకులు తెలుగుదేశం పార్టీ ఎన్నికల అధికార ప్రతినిధి కొత్త గొల్ల శంకర్ జన్మదిన సందర్భంగా శుక్రవారం ఉదయం ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించడం జరిగింది. అలాగే ఇటీవలే ఆర్టీసీ ఉద్యోగిగా రిటైర్డ్ అయిన ఆర్టీసీ కార్మిక నాయకులు మూర్తిని మర్రికుంట దగ్గర ఉన్న బెల్లం టీ హోటల్ దగ్గర అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ ఇద్దరూ కార్మిక నాయకులను సన్మానించడం మా అదృష్టమని అందులో టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్ ని, ఆర్టీసీ నాయకుడు మూర్తిని సన్మానించడం ప్రజల దృష్టిలో ఒక గొప్ప అవకాశం అని భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, నాయిగంటి నరసింహ శర్మ, శివకుమార్, రామస్వామి, నాగరాజు, అశోక్, శివ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు నాటికి మూసీ పునరుజ్జీవ పనులు స్టార్ట్

- తొలి దశలో రూ.7,055 కోట్లతో అభివృద్ధి

**టీ మీడియా, మే 8, హైదరాబాద్ బ్యూరో :**
మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు పనులను ఆగస్టు నాటికి ప్రారంభించాలని అధికారులను మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. ప్రజల ఆస్తులపై ప్రభావం లేని ఐదు కిలోమీటర్ల మేర పనులు చేపట్టాలని తెలిపింది. నిర్మాణాలపై ఎక్కువ ప్రభావం లేకుండా అలైన్‌మెంట్‌లు మార్చాలని సూచించింది. ప్రాజెక్టులో భాగంగా మూసీలో పలు చోట్ల టూరిజం స్పాట్లుగా ఆకర్షించేలా రబ్బర్ డ్యాంలను నిర్మించేలా ప్రణాళిక చేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై నెలకొన్న అనుమానాలు నివృత్తి చేయాలని, ప్రయోజనాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు కేబినెట్ సబ్ కమిటీ దిశానిర్దేశం చేసింది.ప్రజాభవన్‌లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై కేబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సభ్యులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సమావేశమై ప్రాజెక్టు పురోగతి, నిధుల సమీకరణ, నిర్మాణ పనుల క్యాలెండర్?పై చర్చించారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు డీపీఆర్‌ను మంత్రులకు వివరించిన అధికారులు, ఐదు దశల్లో 55 కిలోమీటర్ల వరకు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

**రిటైనింగ్ వాల్స్**

ప్రాజెక్టులో భాగంగా మూసీలో చెత్త తొలగించి శుభ్రపరచడం, రివర్ బెడ్ ప్రొఫైలింగ్ చేయడం, వరద నియంత్రణ కోసం రిటైనింగ్ వాల్స్, నదికి రెండు వైపులా రోడ్లు, ప్రధాన మురుగు నీటి కాలువలు, నీటి నిల్వ కోసం బ్యారేజీలు, నార్సింగి నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మేర ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణం, రివర్ ఫ్రంట్ అభివృద్ధి ఉంటాయన్నారు. సుమారు రూ. 7.55 వేల



కోట్లతో చేపట్టనున్న మొదటి ఫేజ్ నిధుల సమీకరణపై ఆసియా అభివృద్ధి బ్యాంక్?తో సాంకేతిక, ఆర్థిక చర్చలు విజయవంతంగా ముగిశాయని అధికారులు వివరించారు.మొదటి ఫేజ్?లో హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ ఉస్మాన్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు 21 కిలోమీటర్ల మేరకు అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ఉప్పల్ భగాయత్ నుంచి గౌరెల్లి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ తయారీ దశలో ఉందని అధికారులు తెలిపారు. ప్రజల ఆస్తులపై ప్రభావం లేని ఐదు కిలోమీటర్లలో వెంటనే పనులను ప్రారంభించాలని మంత్రులు అదేశించారు. మొదటి ఫేజ్ పనులను ఆగస్టు నాటికి ప్రారంభించి, వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేసేలా లక్ష్యం పెట్టుకోవాలని మంత్రులు ఆదేశించారు. దీనికి సంబంధించిన పూర్తి క్యాలెండర్‌ను సమర్పించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

**విస్తృతంగా ప్రచారం చేయాలి**

పర్యావరణ అనుమతులను తీసుకోవాలని అధికారులకు మంత్రులు చెప్పారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం భూమిని రక్షణ శాఖ నుంచి తీసుకొనే ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. మూసీ పునరుజ్జీవనం వల్ల కలిగే ఉపయోగాలపై నగరంలో విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రులు అధికారులకు సూచించారు. బస్టాండ్లు, మెయిన్ రోడ్లపై హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సినిమా థియేటర్ లో కూడ వీడియోలను ప్రదర్శించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ విభాగాల మధ్య సమన్వయం కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు.పురోగతి స్పష్టంగా కనిపించేలా నిర్దేశిత కాలవ్యవధిలో పనుల నిర్మాణం జరగాలని మంత్రి శ్రీధర్ బాబు అధికారులకు సూచించారు. ప్రజాభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ఎవరికి ఇబ్బంది కలుగకుండ నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. సాంకేతికపరమైన అంశాల్లో ఐఐటి, జేఎన్టీయూ నుంచి తగిన సహాకారం తీసుకోవాలని శ్రీధర్ బాబు సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మాణ పనులకు ఆటంకాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

**రబ్బర్ డ్యాంల ఏర్పాటు**

నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పని సరిగా పాటించేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. మూసీ పునర్జీవం ప్రాజెక్టులో భాగంగా నదిలో పలు చోట్ల చెక్ డ్యాంల తరహాలో రబ్బర్ డ్యాంలను ఏర్పాటు చేయనున్నారు. నీటి నిల్వను పెంచడంతో పాటు జల క్రీడలు, బోటింగ్ సదుపాయాలతో టూరిజం స్పాట్‌లుగా తీర్చిదిద్దేలా ప్రణాళిక చేసినట్లు అధికారులు వివరించారు. ఒబెర్‌మెయర్ స్పిల్‌వే గేట్ టెక్నాలజీ సంస్థ రూపొందించిన రబ్బర్ డ్యాం నమూనాను ప్రజా భవన్ లో మంత్రులు పరిశీలించారు. నాసిక్, ముంబయి నగరాల్లో ఈ సంస్థ నిర్మించిన రబ్బర్ డ్యాంలను అధ్యయనం చేయాలని అధికారులకు మంత్రులు తెలిపారు.మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు కేవలం ఒక నది ప్రక్షాళన మాత్రమే కాదని ఒక సామాజిక బాధ్యత అని కేబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. అభివృద్ధి అంటే మనుషులను దూరం చేయడం కాదని వారిని భాగస్వాములను చేయడమేనని పేర్కొంది. మూసీ ప్రాజెక్టును అత్యంత పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు మంత్రివర్గ ఉపసంఘం స్పష్టం చేసింది. ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసి విశ్వసనీయత కల్పించేలా కార్యచరణ ఉండాలని సబ్ కమిటీ ఆదేశించింది.

**జీవన ప్రమాణాలు మెరుగ్గా**

ప్రజా ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత తెలిపింది. ప్రజల ఆస్తులు, నిర్మాణాలపై అతి తక్కువ ప్రభావం పడేలా ఆలైన్ మెంట్‌ను మార్చుకోవాలని మంత్రివర్గ ఉపసంఘం సూచించింది. అత్యంత జాగ్రత్తగా ప్రణాళికలు రూపొందించి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రాజెక్టు పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించింది. నగర రూపురేఖలు మారడమే కాకుండా పరీవాహక ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతాయని, ప్రజల భాగస్వామ్యంతోనే మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు సాకారం అవుతుందని దిశానిర్దేశం చేసింది. అభివృద్ధి, ప్రజా హితం రెండూ సమాంతరంగా సాగాలని కేబినెట్ సబ్ కమిటి అధికారులకు స్పష్టం చేసింది. సమవేశంలో ఉన్నతాధికారులు జయేశ్ రంజన్, ఈవీ నర్సింహారెడ్డి, కృష్ణ భాస్కర్, అశోక్ రెడ్డి, గౌతమి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి మేఘన్న చేయూత

**టీ మీడియా, మే 8, పెబ్బేరు :**
పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో ఉదయం ప్రాంతంలో సమయంలో అనారోగ్య పరిస్థితుల వల్ల బాపనపల్లి చిట్టెమ్మ భర్త చంద్రమౌళి ఆరోగ్య పరిస్థితి బాగాలేక మరణించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న రంగాపురం సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి.రాశీచంద్రారెడ్డి వనపర్తి శాసనసభ్యులు తూడి మేగా రెడ్డి కి తెలియపరచగా వారు వెంటనే స్పందించి మేఘన్న చేయూత కింద మృతురాలి కుటుంబానికి 5000 రూపాయలు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది ఈ ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ నందీశ్వర్ వార్డ్ నెంబర్ పులేందర్ రెడ్డి రవి సాగర్ దాది రాముడ బెరికి లక్ష్మయ్య,దారపోగు వెంకటేష్ ,పిట్ట నాగేంద్రం పిట్ట రాముడు సంధ్యపోగు రాజు రామాంజనేయులు విజయ్ శంకర్ పాల్గొన్నారు.



## ప్రజలు భాగస్వాములు కావాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి

**టీ మీడియా, మే 8,చేవెళ్ల మే :**
స్వీయ జనగణనపై అవగాహన కమీషనర్ యాదగిరి అధ్యక్షతన చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి హాజరవ్వగా సెన్సస్ ఛార్జ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ... స్వీయ జనగణనలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జాతీయ జనగణన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చేవెళ్ల పురపాలక సంఘం పరిధిలో "స్వీయ జనగణన" పై విస్తృత అవగాహన నిర్వహించారు.మారుతున్న కాలానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వీయ జనగణన పద్ధతి ద్వారా ప్రజలు తమ వివరాలను స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో శంకరపల్లి చౌరస్తా, బస్టాండ్ ప్రాంతాల్లో సిబ్బందితో కలిసి బ్యానర్లు ప్రదర్శించి ర్యాలీ నిర్వహించారు. ప్రజలు సులభంగా వివరాలు నమోదు చేసుకునేందుకు వీలుగా ప్రకటన పత్రాలపై ముద్రించిన కోడ్‌లను వినియోగించుకోవాలని సూచించారు. ఈ పద్ధతి ద్వారా సమయం ఆదా అవ్వడమే కాకుండా, తప్పులు లేకుండా ఖచ్చితమైన గణాంకాలు నమోదవుతాయని పేర్కొన్నారు.ప్రజలు బాధ్యతగా ఈ జనగణనలో పాల్గొని దేశాభివృద్ధికి సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌసిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ, 5వ వార్డు కౌసిలర్ దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి,12వ వార్డు కౌసిలర్ దేవరి మనీషా అనంత్ రెడ్డి,14వ వార్డు కౌసిలర్ మద్దెల శ్రీనివాస్, 15వ వార్డు కౌసిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి. మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, సిబ్బంది మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రధాని నరేంద్ర మోడీ సభ

**టీ మీడియా, మే 8 ,పెబ్బేరు :**
పెబ్బేరు పట్టణంలో నీ ప్రెస్ క్లబ్‌లో బీజేపీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు ఈ నెల 10వ తేదీ ఆదివారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో సభను విజయవంతం చేయాలని బీజేపీ కార్యకర్తలు హిందూ నాయకులు మోడి అభిమానులకు పిలుపునిచ్చారు మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయంతో దేశవ్యాప్తంగా పార్టీకి ప్రజాదారణ పెరిగిందని తెలంగాణలో కూడా రాజకీయ మార్పులకు నాంది పలికే సభ ఇదేనని నాయకులు పేర్కొన్నారు తెలంగాణలో వచ్చే ప్రభుత్వం కూడా బీజేపీదేనని ధీమా వ్యక్తం చేశారు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ హిందూ దేవుళ్లపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఆమె వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ వ్యతిరేక ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం తక్షణమే ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరారు ప్రధాని మోడీ నాయకత్వంలో తెలంగాణకు వేల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు వచ్చాయని ముఖ్యంగా రాష్ట్ర నుంచి వచ్చే ప్రతి పథకంలో జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందని గుర్తుచేశారు దేశవ్యాప్తంగా ప్రజలు మోడీకి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఈ సభకు వనపర్తి జిల్లా నుంచి ఆర్టీసీ బస్సులు ప్రైవేట్ వాహనాలు, రైలు సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని మోడీ సభను విజయవంతం చేయాలని బీజేపీ కార్యవర్గ సభ్యుడు పురుషోత్తం రెడ్డి కోరారుఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వేమారెడ్డి కంచె ఆంజనేయులు రాఘవేందర్ గౌడ్ రామకృష్ణ, శివ టౌన్ అధ్యక్షుడు క్రాంతి కుమార్ సర్వేష్ గౌనెల.అరవింద్ కార్తీక్ మోతే రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు




## బంగాల్ సీఎంగా సువేందు అధికారి

పోషించింది. 2007లో నందిగ్రామ్‌లో వేలాది ఎకరాల్లో సెజ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి ఆయన నాయకత్వం వహించారు. రైతుల భూములు కాపాడటానికి మమతా బెనర్జీతో కలిసి పోరాడారు. దీదీ నేతృత్వంలోబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయడంలో సఫలీకృతమయ్యారు. నందిగ్రామ్‌తోపాటు సింగూర్ ఉద్యమాలు వామపక్ష ప్రభుత్వాన్ని బలహీనపరిచి 2011లో టీఎంసీ అధికారంలోకి రావడానికి సహకరించాయి. మమతా బెనర్జీ ప్రభుత్వంలో రవాణా, నీటిపారుదల, పర్యావరణ శాఖల మంత్రిగా సువేందు బాధ్యతలు నిర్వర్తించారు. మమతా బెనర్జీ ప్రధాన అనుచరుడిగా పార్టీలో రెండో శక్తిమంతమైన నేతగా ఎదిగారు.

### 2020లో టీఎంసీని వీడిన సువేందు

కాలక్రమేణా మమతా బెనర్జీతో సువేందు అధికారికి విభేదాలు ఏర్పడ్డాయి. పార్టీలో అంతర్గత రాజకీయాలు, దీదీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ పెత్తనం పెరగడం వంటి కారణాలతో సువేందు అధికారి 2020లో టీఎంసీని వీడారు. అదే ఏడాది అమిత్ షా సమక్షంలోబీజేపీలో చేరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో తనపై పోటీకి దిగిన సీఎం మమతా బెనర్జీని ఓడించి సంచలనం సృష్టించారు. ఆ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 77 సీట్లకే పరిమితమైనా.. సువేందు అధికారి విజయం కమలం పార్టీకి బలాన్నిచ్చింది. ఆ తర్వాత ఆయన బెంగాల్ అసెంబ్లీలో విపక్ష నేతగా ఎన్నికయ్యారు.ఈ ఏడాది జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా నందిగ్రామ్‌తో పాటు మమత బరిలో దిగిన భవానీపూర్ నుంచి కూడా సువేందు పోటీ చేశారు. రెండు చోట్లా గెలుపొందారు. తృణమూల్ బలాలు, బలహీనతలు తెలిసిన సువేందు అధికారి బీజేపీని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయం సాధించారు. తూర్పు మేదినీపూర్, నందిగ్రామ్‌లలో సువేందు కుటుంబానికి బలమైన పట్టు ఉంది. మమతా బెనర్జీ తరహాలోనే ఆయన తన పోరాట పంథా కొనసాగించారు. చౌరబాట్లను వ్యతిరేకిస్తూ ఈ విషయంలో టీఎంసీ ప్రభుత్వ వైఖరిని అనేక సందర్భాల్లో ఎండగట్టారు. సీఎం రేసులో ఇంతకుముందు దిలీప్ ఘోష్, సమిక్ భట్టాచార్య, రూపాగంగూలీ సహా కొన్ని పేర్లు వినిపించినా సువేందు అధికారి వైపే బీజేపీ అధిష్ఠానం మొగ్గు చూపింది.

# నకిలీ కానిస్టేబుల్ బాగోతం

- రూ.40 లక్షలు తీసుకుని బెదిరింపులు

**టీ మీడియా, మే 8,అనంతపురం :**
కానిస్టేబుల్?గా పని చేస్తున్నానంటూ ఓ మహిళ రూ.40 లక్షల వరకు డబ్బులు తీసుకుని మోసం చేసిన ఘటన అనంతపురం జిల్లాలో వెలుగు చూసింది. అనంతపురం గ్రామీణం ఆలమూరుకు చెందిన రంగనాయకులు, రామానాయుడు వరుసకు అన్నదమ్ములు. రామానాయుడికి, రంగనాయకులు కళ్యాణదుర్గం మండలం



ముద్దినాయనపల్లికి చెందిన సరస్వతి అనే మహిళను పరిచయం చేశారు. ఆమె పోలీస్ శాఖలో ఉద్యోగం చేస్తుందంటూ మూడేళ్ల క్రితం పరిచయం చేశారు. ఆ మహిళ తన పిల్లలకు ఆరోగ్యం సరిగా లేదని చికిత్స చేయించాలంటూ పలుమార్లు రామానాయుడి వద్ద రూ.40 లక్షల వరకు డబ్బులు అప్పుగా తీసుకుంది. దీనికి సంబంధించి ప్రామిసరీ నోట్లను కూడా ఇరువురూ రాసుకున్నారు.

**పోలీసునంటూ నిత్యం బెదిరింపులు**

అయితే కొంతకాలంగా డబ్బులు ఇవ్వకపోవడంతో బాధితుడు రామానాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. డబ్బులు అడిగితే తాను పోలీసునంటూ నిత్యం బెదిరింపులకు పాల్పడుతోందని రామానాయుడు చెప్పారు. ఈ నేపథ్యంలో అనంతపురం రూరల్ పోలీసులు రామానాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. సరస్వతి, రంగనాయకులు, రామానాయుడు వీరంతా కుటుంబ సభ్యులేనని పోలీసులు తెలిపారు. సరస్వతి తాను పోలీసు అంటూ మోసం చేసి డబ్బులు వసూలు చేసినట్టు తెలిసిందని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్?ఛార్జ్ సీఐ పుల్లయ్య తెలిపారు.




### ఆ ద్రవిడ పార్టీలు కలిస్తే!

ఈ నేపథ్యంలో డీఎంకే, ఏఐఏడీఎంకేలు కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తాయనే వార్తలు వచ్చాయి. అప్పుడు సంఖ్యాబలం ఎలా ఉంటుందంటే? సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (ఎస్‌పీఏ)లో డీఎంకే (59), ఐయూఎంఎల్ (2), డీఎండీకే (1) అంటే మొత్తం 62 సీట్లు ఉన్నాయి. ఇక ఎన్?డీఏ కూటమిలో ఏఐఏడీఎంకే (47), పీఎంకే-4, బీజేపీ-1, ఏఎంఎంకే-1 వెరశి 53 సీట్లు ఉన్నాయి. కనుక వాటి బలం 115 అవుతుంది. మ్యాజిక్ నంబర్?కు 3 సీట్లు తక్కువ అవుతాయి.

### గవర్నర్ తీరుతో రాజకీయ దుమారం

అంతకు ముందు విజయ్?కు సంఖ్యాబలం లేదనే సాకుతో గవర్నర్ ప్రభుత్వ ఏర్పాటుకు నిరాకరించారు. దీనితో తమిళనాట రాజకీయ దుమారం చెలరేగింది. మోదీ సర్కార్? తమిళనాట గవర్నర్ పాలన విధించడానికి తెరవెనుక కుట్రలు చేస్తోందని ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు గుప్పించాయి. ఈ తరుణంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్వయంకే వీసీకే అధినేత తొల్? తిరుమావళవన్?తో మాట్లాడారు. ఆ తరువాత సీపీఐ, సీపీఐ(ఎం)లు అత్యంత నాటకీయంగా విజయ్? పార్టీకి మద్దతు ప్రకటించాయి. దీనితో ఒక్కసారిగా సీన్ మొత్తం మారిపోయింది.

### స్వయంగా సంప్రదించని విజయ్?

ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ అడ్డుగా ఉన్నప్పటికీ, విజయ్ మాత్రం ఇతర పార్టీ నేతలతో స్వయంగా మాట్లాడకపోవడం గమనార్హం. ఆయన తన ప్రతినిధుల ద్వారా మాత్రమే ఇతర పార్టీలతో డీల్ చేశారు. దీనిపై ఇంతకు ముందు వీసీకే నేత చింతనై సెల్వన్ మండిపడ్డారు. ఎన్నికల అనంతర పరిస్థితులను విజయ్ హ్యాండిల్ చేసిన తీరును ఆయన బహిరంగంగానే విమర్శించారు. ఎన్నికల ఫలితాల తర్వాత విజయ్ వ్యక్తిగతం ఎందుకు మిత్ర పక్షాలను సంప్రదించలేదని ప్రశ్నించారు. మద్దతు కోరుతూ వాట్సాప్ లేఖ పంపి, స్పందించండి అని కోరడం ఏంటని అన్నారు. విజయ్? చుట్టూ ఉన్న కొందరు ద్వితీయ శ్రేణి నేతలు ఆయన్ని ఒంటరిని చేసి రాజకీయ అనిశ్చితికి కారణమవుతున్నారని అన్నారు.

## ప్రమాణస్వీకారం చేయనున్న టీవీకే చీఫ్ విజయ్

### వాజ్‌పేయీ ప్రభుత్వం ఎలా ఏర్పడింది

మరోవైపు తమిళనాడు గవర్నర్ తీరుపై సీపీఐ(ఎం) జనరల్ సెక్రటరీ ఎంఏ బేబీ మండిపడ్డారు. 1996లో అటల్ బిహారీ వాజ్?పేయీకి మెజారిటీ లేకపోయినా ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అయితే బీజేపీ మాత్రం గవర్నర్ రాజ్యాంగబద్ధంగానే వ్యవహరిస్తున్నారని అంటోంది. అయితే ప్రస్తుతం విజయ్ మ్యాజిక్ ఫిగర్ సంపాదించారు కాబట్టి, మరి గవర్నర్? ఆయనను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానిస్తారా? మరేదైనా అడ్డుచెబుతారా అన్నది చూడాలి.

### మద్దతిచ్చిన పార్టీలకు మంత్రి పదవులు

కాగా, తీవ్ర తర్జనభర్జన తర్వాత ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించిన పార్టీలకు మంత్రి పదవులు ఇవ్వాలని టీవీకే అధినేత విజయ్? నిర్ణయించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్‌కు 2 మంత్రి పదవులు, సీపీఐ, సీపీఐ(ఎం), వీసీకేకు ఒక్కే మంత్రి పదవి ఇవ్వనున్నట్లు సామాచారం.

### గవర్నర్‌పై తీవ్ర విమర్శలు

ఇంతకు ముందు టీవీకేకు కాంగ్రెస్ మద్దతు ఇచ్చినప్పటికీ, తమిళనాడు గవర్నర్? ఆర్లేకర్ ప్రభుత్వ ఏర్పాటుకు నిరాకరించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. రాజ్యాంగ విధివిధానాలను అడ్డుకోవడానికి, రాజ్యాంగాన్ని బలహీనపరచడానికి బీజేపీ కనుసన్నల్లో గవర్నర్ వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపించారు. మరికొన్ని పార్టీలు? మెజారిటీ నిరూపించడానికి విజయ్?ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని, అసెంబ్లీలో ఫ్లోర్ టెస్ట్ నిర్వహించాలని గవర్నర్?ను కోరాయి.

### ద్రవిడ పార్టీలకు చెక్

స్వాతంత్ర్యం వచ్చనప్పటి నుంచి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్?, డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీలు స్పష్టమైన మెజారిటీతో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తూ వచ్చాయి. కానీ, ఆ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఏ పార్టీ కూడా 118 సీట్ల మెజారిటీ మార్కును చేరుకోలేకపోయాయి. దీనితో ఇతర పార్టీల సపోర్టుతో విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతున్నారు.కొందరు విజయ్?ను మాజీ ముఖ్యమంత్రి, అగ్ర నటుడు ఎంజీ రామచంద్రన్?తో పోలుస్తూ ఉండగా, మరికొందరు ఆయనలో మాజీ సీఎం ఎం.కరుణానిధి ఛాయలు ఉన్నాయని అంటున్నారు. ఏది ఏమైనా ఆయన రాజకీయ అరంగేట్రం తమిళ రాజకీయాల్లో ఒక సంచలనంగా నిలిచిందని చెప్పాలి. ఎంజీఆర్?, కరుణానిధి, జయలలిత తర్వాత అంతటి ప్రజాదరణ కలిగిన విజయ్? ఇకపై ముఖ్యమంత్రిగా తమిళనాడు రాజకీయాలను ఎలా నడిపిస్తారో చూడాలి.

## అకాల వర్షంతో రైతన్న విలవిల...

**టీ మీడియా, మే 8,జన్నారం :**
మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో అకాల వర్షాలకు రైతులు విలవిలలాడుతున్నారు. మూడు రోజులుగా మబ్బులతో కూడిన వాతావరణం ఉండటం, ఒక్క సారిగా ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తుండటంతో రైతులకు ఇక్కట్లు తప్పడం లేదు. మరోవైపు ఆరిన ధాన్యం కుప్పలుగా పోసి తూకం ఎప్పుడు పెడతారా అని ఎదురు చూస్తున్న రైతులకు వానలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆరిన ధాన్యానికి తూకం వేసి మిల్లులకు పంపించడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. కాంటా చేసిన బస్తాలు సైతం ఎండకు ఎండుతూ, వానకు తడుస్తున్నా వాటిని తరలించేందుకు మోక్షం కలుగడం లేదు. రైతన్న పొద్దున లేచికాడి నుంచి పొద్దుగూకే దాక కళ్లాల్లోనే పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. ఓ వైపు ఎండలు, మరో వైపు వానలు రైతన్నను అతలాకుతలం చేస్తుంటే రైతుల కష్టాలను పట్టించుకునే నాథుడే మండలంలో కరువయ్యాడు.



**తడిసి ముద్దయిన వరి ధాన్యం**

గురువారం కురిసిన భారీ వర్షాలకు జన్నారం మండలంలోని పొనకల్, అక్క పెల్లి గూడెం, కిష్టాపూర్, దేవునిగూడెం, కామన్ పల్లి, కవ్వాల్, మందపల్లి, చింతగూడ, రోటి గూడ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో పోసిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. రైతులకు పూర్తిస్థాయిలో కవర్లు అందలేదు. అధికారులు, రాజకీయ నాయకులు చోద్యం చూస్తున్నారు తప్ప రైతులకు సహాయక చర్యలు తీసుకోవట్లేదు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ ఆధీనంలోకి హైదరాబాద్ మెట్రో

**- ఇంకాస్త సమయం పట్టొచ్చు!**

**టీ మీడియా, మే 8, హైదరాబాద్ :**మెట్రోరైలు నిర్వహణలో కీలక పరిణామం చోటుచేసుకున్నప్పటికీ పూర్తి స్థాయిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోకి రావడానికి మరికొంత సమయం పట్టే పరిస్థితి కనిపిస్తోంది. ఎల్అండ్‌టీ మెట్రోరైలు (హైదరాబాద్) లిమిటెడ్‌లో వందశాతం ఈక్విటీ వాటా కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. అయినప్పటికీ రోజువారీ కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, రుణాల పునర్వ్యవస్థీకరణ వంటి ప్రక్రియలు పూర్తయ్యే వరకు ఎల్అండ్‌టీ ఆధ్వర్యంలోని బోర్డే వ్యవహారాలను కొనసాగించనుంది.



### జూన్ చివరి వరకు ప్రక్రియ

తెలంగాణ ప్రభుత్వం తరఫున హెచ్ఎండీఏ ఈక్విటీ చెల్లింపులు పూర్తి చేయడం, అలాగే ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) నుంచి తీసుకున్న రుణాలను రీషెడ్యూల్ చేయడం వంటి అంశాలు ఇంకా పూర్తి కాలేదు. ఈ ప్రక్రియలు ముగిసిన తర్వాతే ఎల్అండ్‌టీ పూర్తిగా వైదొలిగి మెట్రో పగ్గాలను ప్రభుత్వానికి అప్పగించనుంది. ఇందుకు వచ్చే నెల 30 వరకు సమయం పట్టవచ్చని సంస్థ బీఎస్ఈకి తెలియజేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఈక్విటీ మొత్తాన్ని తక్షణం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ రుణాల రీషెడ్యూల్ కూడా ఏకకాలంలో పూర్తైతే బాగుంటుందని ఎల్అండ్‌టీ సూచిస్తోంది.

### రుణాల రీషెడ్యూల్‌కు ట్రైపార్టీ ఒప్పందం

మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన రుణాల పునర్వ్యవస్థీకరణ కోసం ప్రత్యేక ట్రైపార్టీ ఒప్పందం అవసరం కానుంది. ఇందులో ఎల్అండ్‌టీఎం ఆర్‌హెచ్ఎల్, హెచ్ఎంఆర్ఎల్, ఐఆర్ఎఫ్‌సీ భాగస్వాములుగా ఉంటాయి. ఈ ఒప్పందం కుదిరిన తర్వాతే కొత్త రుణ సదుపాయాలు అమల్లోకి వస్తాయి. ఇందుకోసం ప్రత్యేక ఎస్క్రో ఖాతాను కూడా ప్రారంభించనున్నారు. పాత రుణాలు, గడువు ముగిసిన బకాయిల చెల్లింపులు ఈ ఖాతా ద్వారానే నిర్వహిస్తారు. ఇప్పటివరకు ఎల్అండ్‌టీ ఇచ్చిన పూచీకత్తు స్థానంలో ఇకపై రాష్ట్ర ప్రభుత్వమే గ్యారంటీగా నిలవనుంది.

### కీలక నిర్ణయాల్లో ప్రభుత్వ ఆమోదం

పూర్తి బదిలీ ప్రక్రియ పూర్తయ్యే వరకు మెట్రోకు సంబంధించిన ప్రధాన నిర్ణయాలు, ఆర్థిక అంశాలన్నీ ప్రభుత్వ అనుమతితోనే అమలు చేయనున్నారు. కొత్త బోర్డు బాధ్యతలు స్వీకరించేందుకు కూడా మరికొంత సమయం పట్టే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. దీంతో తాత్కాలికంగా ఎల్అండ్‌టీ పర్యవేక్షణ కొనసాగినా నిర్ణయాధికారం మాత్రం ప్రభుత్వానిదే కానుంది.

### కియోలిస్ చేతుల్లోనే ఆపరేషన్స్

మెట్రో యాజమాన్యంలో మార్పులు వచ్చినప్పటికీ రైళ్ల నిర్వహణలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు. మొదటి నుంచి హైదరాబాద్ మెట్రో ఆపరేషన్స్‌ను నిర్వహిస్తున్న ఫ్రాన్స్‌కు చెందిన కియోలిస్ సంస్థనే సేవలను కొనసాగించనుంది. ఇప్పటికే ఉన్న ఒప్పందాన్ని ప్రభుత్వం మరో ఏడాది పొడిగించిన నేపథ్యంలో 2027 నవంబరు వరకు కియోలిస్ ఆధ్వర్యంలోనే మెట్రో రైళ్లు నడవనున్నాయి.

